ప్రశ్నించే గొంతుకలను నొక్కుతున్నారు

- విద్యారంగాన్ని నిర్వీర్యం చేసేందుకు కాంగ్రెస్ సర్కారు కుట్ర
- బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని హరీశ్
- అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న బీఆర్ఎస్‌వీ నాయకుల అరెస్ట్

సిరిసిల్ల టౌన్, మార్చి 18: ప్రశ్నించే గొంతులను కాంగ్రెస్ సర్కారు నొక్కుతున్నదని రేవంత్‌రెడ్డి కుట్ర చేస్తున్నారని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని హరీశ్ విమర్శించారు. ఉస్మానియా యూనివర్సిటీపై ఇచ్చిన సర్క్యులర్‌ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో మంగళవారం అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి ఠాణాకు తరలించారు. ఈ సందర్భంగా సబ్బని హరీశ్ విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం విద్యార్థులను భయాందోళనకు గురిచేస్తున్నదని ఆరోపించారు. ఉస్మానియా ఉద్యమ స్ఫూర్తి ముఖ్యమంత్రికి ఏం తెలుసునని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఇకనైనా కక్షసాధింపు చర్యలు మానుకోవాలని హితవుపలికారు. తమ హక్కుల కోసం పోరాడే విద్యార్థులను అణగదొక్కే విధంగా ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకుని నిర్భందం చేస్తుందన్నారు. వెంటనే సర్క్యులర్ రద్దు చేయాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు కంచర్ల రవి గౌడ్, మామిడాల శ్రీనాథ్, అనీల్, చోటు, సాయి ఉన్నారు.

వేములవాడ: పట్టణ పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్‌వీ నాయకులు

కాంగ్రెస్‌వి కక్షసాధింపు చర్యలు

వేములవాడ, మార్చి 18: హక్కుల కోసం పోరాడే విద్యార్థులను అణగదొక్కే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకుని కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని వేములవాడ నియోజకవర్గం బీఆర్ఎస్‌వీ నాయకుడు పోతు అనిల్‌కుమార్ అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో ధర్నాకు బయలుదేరిన నాయకులను మంగళవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్‌రెడ్డి దొడ్డిదారిన రావచ్చు కానీ.. ఓయూ విద్యార్థులు నిరుద్యోగ సమస్యల ప్రశ్నిస్తే తప్పేమిటని ప్రశ్నించారు. ఇక్కడ విద్యార్థి సంఘం నాయకుడు ఫర్వేజ్, దిలీప్ తదితరులు ఉన్నారు.

నిరుద్యోగ సమస్యలపై ప్రశ్నిస్తే తప్పేంటి ?

సిరిసిల్ల రూరల్, మార్చి 18: బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన నాయకులను తంగళ్లపల్లి పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నేత చీమల ప్రశాంత్‌యాదవ్ మాట్లాడుతూ, ఓయూ విద్యార్థులు విద్య, నిరుద్యోగ సమస్యలపై ప్రశ్నిస్తే తప్పేంటని మండిపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి విద్యాశాఖను తన దగ్గర పెట్టుకొని యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని రద్దు చేయాలని కుట్రలు మానాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. వందేండ్ల యూనివర్సిటీ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి కూడా ఇలా నిర్బంధాలను కొనసాగించలేదన్నారు. ఇక్కడ బొలవేని ఎల్లంయాదవ్, పొన్నాల చక్రపాణి, సయ్యద్ ఆఫ్రోజ్, భాస్కర్, తదితరులు ఉన్నారు.

సిరిసిల్ల రూరల్: తంగళ్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్‌వీ నేతలు

గురుకులాల నిర్వీర్యానికి కుట్ర

- విద్యార్థినిపై కుక్కకాటు దారుణం
- బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, బొల్లి రామ్మోహన్
- ప్రభుత్వ దవాఖానలో కుక్కకాటుకు గురైన విద్యార్థినికి పరామర్శ

సిరిసిల్ల టౌన్, మార్చి 18: గురుకుల విద్యాలయాలను నిర్వీర్యం చేసేదిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి విమర్శించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతున్న చిన్నబోనాల గురుకుల పాఠశాల విద్యార్థిని గొట్టిముక్కల సువర్ణను మంగళవారం బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ, కాంగ్రెస్ హయాంలో విద్యార్థులకు భద్రత కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారని వాపోయారు. హాస్టల్ ఆవరణలో కుక్కలు తిరుగుతుంటే సంబంధిత సిబ్బంది, అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రత్యేక చొరవతో విద్యార్థిని మెరుగైన వైద్యం అందేలా చూస్తామని భరోసానిచ్చారు. బీఆర్ఎస్ సీనియర్ నేత బొల్లి రామ్మోహన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ హయాంలో విద్యారంగం పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందన్నారు. విద్యార్థినిపై కుక్కదాడి చేసిందంటే నిర్లక్ష్యం ఏ విధంగా ఉందో అర్థమవుతుందన్నారు. జిల్లా అధికారులు స్పందించి గురుకుల హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇక్కడ బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని హరీశ్, జిల్లా ఇన్‌చార్జి మానాల అరుణ్, ఎస్‌కే బాబా, సాయిదీపక్, కనికుంట్ల వెంకటరమణ, ఆడెపు భరత్ ఉన్నారు.

సిరిసిల్ల టౌన్: విద్యార్థిని పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నేతలు జిందం చక్రపాణి, బొల్లి రామ్మోహన్

ఫోన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పరామర్శ

జిల్లా దవాఖానలో చికిత్స పొందుతున్న చిన్నబోనాల గురుకుల పాఠశాల విద్యార్థిని గొట్టిముక్కల సువర్ణను సుప్రీం స్వేరోస్ నెట్‌వర్క్ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మంగళవారం ఫోన్‌లో పరామర్శించారు. ఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థిని తల్లిదండ్రులతో మాట్లాడి, సువర్ణ ఆరోగ్య పరిస్థితిపై ఆందోళన చెందవద్దని సూచించారు. మెరుగైన వైద్యం అవసరమైతే స్వేరోస్ ద్వారా ప్రైవేట్ తరలిస్తామని భరోసా కల్పించారు. ఇక్కడ స్వేరోస్ నెట్‌వర్క్ జాయింట్ సెక్రటరీ మారుపాక రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీకాంత్, బోనాల రవి, తదితరులు ఉన్నారు.

విద్యార్థినికి కలెక్టర్ పరామర్శ

జిల్లా దవాఖానలో చికిత్స పొందుతున్న చిన్నబోనాల గురుకుల పాఠశాల విద్యార్థిని గొట్టిముక్కల సువర్ణను కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా మంగళవారం పరామర్శించారు. విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిని దవాఖాన సూపరింటెండెంట్ లక్ష్మీనారాయణను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలని, పూర్తిగా కోలుకున్న తర్వాత డిశ్చార్జి చేయాలని సూచించారు. విద్యార్థినికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూసుకుంటామని ఆమె తల్లిదండ్రులకు భరోసా కల్పించారు. అనంతరం దవాఖానలోని వార్డులు, బ్లడ్ బ్యాంకును పరిశీలించారు.

దవాఖానలో చికిత్స పొందుతున్న విద్యార్థిని పరామర్శిస్తున్న కలెక్టర్

సిరిసిల్ల రూరల్: గురుకుల పాఠశాల ఎదుట ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నేతలు, విద్యార్థుల తల్లిదండ్రులు

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా

సిరిసిల్ల రూరల్, మార్చి 18: కుక్క కాటుతో గాయపడిన విద్యార్థినికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, నిర్లక్ష్యం వహించిన ప్రిన్సిపాల్ సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు చిన్నబోనాల గురుకుల పాఠశాల ఎదుట ధర్నా చేశారు. విద్యార్థిని కుక్కకాటుకు గురికావడం బాధాకరమని, కలెక్టర్ వెంటనే స్పందించి గురుకులంలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుండెల్లి కళ్యాణ్, మల్లారపు ప్రశాంత్ డిమాండ్ చేశారు. ఇక్కడ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జాలపల్లి మనోజ్‌కుమార్, నాయకులు రాకేశ్, మనోఅభిషేక్, వినయ్, విద్యార్థిని తండ్రి డేవిడ్‌రాజ్, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు ఉన్నారు.

ఓటర్ నమోదు నిరంతర ప్రక్రియ: ఆర్డీవో

వేములవాడ రూరల్, మార్చి 18: కొత్త ఓటరు నమోదు కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన వేములవాడ మండల తహసీల్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశమై, మాట్లాడారు. 18ఏండ్లు పైబడిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఇక్కడ తహసీల్దార్ మహేశ్, తదితరులు ఉన్నారు.

ఇఫ్తార్ విందు

ఇఫ్తార్ విందులో పాల్గొన్న తోట ఆగయ్య, కృష్ణారెడ్డి, ముస్లింలు

ఎల్లారెడ్డిపేట, మార్చి 18: మండల కేంద్రంలోని మొదటి బైపాస్ మినార్ గల్లీ ముస్లిం యూత్ ఆధ్వర్యంలో ముస్లింల కోసం మంగళవారం రాత్రి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, జడ్పీ కో ఆప్షన్ మాజీ సభ్యుడు చాంద్, మసీదు కమిటీ అధ్యక్షుడు జహంగీర్, అయ్యూబ్, హైమద్, రహీం, ఆసీఫ్, తాజొద్దీన్, తబ్రేజ్, తైప్, వాజిద్, ఇంతాజ్, రషీద్, తదితరులు ఉన్నారు.

భిన్నత్వంలో ఏకత్వం

వేములవాడ రూరల్, మార్చి 18: హన్మాజీపేట ప్రభుత్వ పాఠశాలలో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్‌లో భాగంగా మంగళవారం విద్యార్థులు వివిధ రాష్ట్రాల ప్రజలు ధరించే వేషధారణతో ఆకట్టుకున్నారు. భారతదేశంలో ఎన్నో మతాలు, సంస్కృతులతో కూడిన ప్రజాస్వామ్య దేశమని హెచ్ఎం శ్రీకాంత్‌రావు తెలిపారు. ఇక్కడ ఎస్ఎంసీ మాజీ చైర్మన్ జింకె మల్లేశం, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

ప్రాథమిక ఆరోగ్యకేంద్రం తనిఖీ

కోనరావుపేట, మార్చి 18: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి రజిత మంగళవారం తనిఖీ చేశారు. దవాఖానలోని రికార్డుల నమోదుతోపాటు పరిసరాలను పరిశీలించారు. అలాగే ధర్మారం గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఇక్కడ వైద్యాధికారి వేణుమాధవ్, సిబ్బంది ఉన్నారు.

అక్షయ్‌కుమార్‌కు గోల్డ్ మెడల్

సిరిసిల్ల టౌన్, మార్చి 18: సిరిసిల్లకు చెందిన చింతోజు అక్షయ్ కుమార్ ఎండీ జనరల్ మెడిసిన్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించాడు. మంగళవారం కోలాపూర్‌లోని బివైపాటిల్ మెడికల్ కాలేజిలో నిర్వహించిన కార్యక్రమంలో అక్షయ్‌కుమార్‌కు కళాశాల యాజమాన్యం గోల్డ్ మెడల్ అందజేసింది. ఈ సందర్భంగా వైద్యులు చింతోజు శంకర్, ప్రసాద్‌రావు, శిరీష, రమణారావు, అభినయ్, మానేరు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు భాస్కర్ అభినందనలు తెలిపారు.

'ఉపాధి' పనుల పరిశీలన

చందుర్తి, మార్చి 18: ఉపాధిహామీ పథకంలో భాగంగా మర్రిగడ్డ గ్రామంలో నిర్మించిన పౌల్ట్రీఫామ్ పనులను మంగళవారం డీఆర్‌డీవో శేషాద్రి పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే గ్రామంలో పీడర్ ఛానల్ కాలువ మరమ్మతు పనులను పరిశీలించారు. ఆయన వెంట ఏపీవో రాజయ్య, సిబ్బంది ఉన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

వేములవాడ, మార్చి 18: ఎస్సీ వర్గీకరణ బిల్లుకు రాష్ట్ర శాసనసభ ఆమోదం తెలిపిన నేపథ్యంలో వేములవాడలో అంబేద్కర్ విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర మోచీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పాలాభిషేకం చేశారు. ఇక్కడ రాష్ట్ర మోచీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొండ్లెపు ముత్యం, నాయకులు బాలయ్య, గోపి, శ్రీనివాస్, సాయిలు, భిక్షపతి, చిన్నబాలయ్య, తదితరులు ఉన్నారు.

బైక్ అదుపు తప్పి.. పొలాల్లోకి దూసుకెళ్లి..

ముస్తాబాద్, మార్చి 18: బైక్ అదుపుతప్పి కిందపడడంతో ఒకరు మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ముస్తాబాద్ మండలం కొండాపూర్‌కు చెందిన నాగేల్లి భూమయ్య(55) కొండాపూర్ నుంచి బైక్‌పై ముస్తాబాద్‌కు బయలుదేరాడు. గూడెం-నామాపూర్ గ్రామాల మధ్యలో రోడుడ మూలమలుపుల వద్ద బైక్ అదుపు తప్పి పొలాల్లోకి వెళ్లింది. ఈ క్రమంలో తీవ్రంగా గాయపడిన భూమయ్యను దవాఖానకు తరలించే క్రమంలో మృతి చెందాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నకిలీ మెడికల్ సర్టిఫికెట్లు సృష్టించిన ఇద్దరి అరెస్ట్

ఇల్లంతకుంట, మార్చి 18: నకిలీ మెడికల్ సర్టిఫికెట్లు సృష్టించిన ఇద్దరిని మంగళవారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ కదిరె శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. గాలిపెల్లిలోని ప్రభుత్వ పశువుల దవాఖానలో కత్తి దేవమ్మ అటెండర్‌గా పని చేసేది. తనకు లివర్ సంబంధిత వ్యాధి ఉందని, నకిలీ మెడికల్ సర్టిఫికెట్లు సృష్టించి దరఖాస్తు చేసుకున్నది. కలెక్టర్ విచారణ ద్వారా మెడికల్ సర్టిఫికెట్లు నకిలీవని తేలాయి. గాలిపెల్లి పశువుల దవాఖాన డాక్టర్ ఇందిర ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. తప్పుడు మెడికల్ సర్టిఫికెట్లు సృష్టించిన దేవమ్మ, ఆమెకు సహకరించి జేరిపోతుల సంజీవ్‌ను అరెస్ట్ చేసి, వారి వద్ద ఉన్న నకిలీ మెడికల్ సర్టిఫికెట్లను స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ తెలిపారు.

లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

వేములవాడ, మార్చి 18: లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని వైద్యాధికారి సంపత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం వేములవాడ పట్టణంలోని పలు స్కానింగ్ సెంటర్లను వైద్యాధికారి తనిఖీ చేసి, మాట్లాడారు. కలెక్టర్ ఆదేశాలతో పలు ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేశామన్నారు. ఇక్కడ తహసీల్దార్ సుజాత, జిల్లా మహిళా సాధికారత సంస్థ కోఆర్డినేటర్ రోజా, హెచ్ఈ బాలయ్య, డీఈవో మహేశ్ ఉన్నారు.

వేములవాడ ఆలయానికి బోర్డు ఏర్పాటు చేయండి

వేములవాడ, మార్చి 18: దక్షిణకాశీగా పేరుగాంచిన వేములవాడ రాజన్న ఆలయాన్ని ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలని శాసనసభలో మంగళవారం మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రభుత్వానికి సూచించారు. శాసనసభలో దేవాదాయశాఖ సవరణ బిల్లులో భాగంగా ₹100కోట్లు దాటిన ఆలయాలకు టీటీడీ తరహాలో బోర్డు ఏర్పా టు చేయాలని ప్రతిపాదనలు రాగా, మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడారు. రాజన్న ఆలయం కూడా ₹126 కోట్లకు పైగా ఆదాయం కలిగి ఉందని, ప్రత్యేక ట్రస్ట్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు.

'భగీరథ జలం'పై విచారణ

- 'నమస్తే' కథనానికి స్పందన

ఎల్లారెడ్డిపేట, మార్చి 18: మండల కేంద్రంలోని అంబేద్కర్‌నగర్ కాలనీలో 'భగీరథ జలం-కలుషితం' పేరిట నమస్తే తెలంగాణలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మంగళవారం అంగడీ బజార్‌లో ఉన్న ట్యాంకు ఆవరణను పరిశీలించారు. ట్యాంకు కింద ఉన్న కల్లు సీసాలు తొలగించి, ట్యాంకు ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఎలర్జీతో బాధపడుతున్న కాలనీవాసుల ఇంటికెళ్లి నీటి షాంపుల్స్‌ను సేకరించారు. తమ కుటుంబమంతా ఎలర్జీతో బాధపడుతున్నదని, ఇందుకు సంబంధించిన దవాఖాన మందులు, చిట్టీలను మంగరపు ఎల్లం దంపతులు అధికారులకు చూపించారు. ఇక్కడ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సంతోష్, కార్యదర్శి ప్రవీణ్ ఉన్నారు.

తాగునీటికి ఇబ్బందులు రానివ్వద్దు

- కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా
- అధికారులతో సమీక్ష

దరఖాస్తు పత్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

కలెక్టరేట్, మార్చి18: వేసవి నేపథ్యంలో జిల్లాలో తాగునీటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో తాగు నీటి సరఫరా, సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లాలో మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా తాగునీటి సరఫరాలో చేపట్టిన పనులు, ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతున్న ఆవాసాలు, వాటర్‌సోర్స్, సమస్యాత్మక ప్రాంతాలు, సమ్మర్ యాక్షన్ ప్లాన్ తదితర అంశాలపై మండలాల వారీగా సమీక్షించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తాగునీటి ఇబ్బందులు వచ్చే ఆస్కారం ఉన్న ప్రాంతాలను గుర్తించి ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రైవేట్ పంప్, బోరుబావులను హైరింగ్‌కు తీసుకోవాలన్నారు. తాగునీటి సరఫరా లీకేజీలను ఎప్పటికప్పుడు అరికట్టేలా చర్యలు తీసుకుని, నీటి వృధాను నివారించాలన్నారు. సమావేశంలో డీఆర్‌డీవో శేషాద్రి, మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా ఈఈలు జానకి, శేఖర్‌రెడ్డి, డీ రాము, ఏఈలు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు సమ్మయ్య, అన్వేష్ పాల్గొన్నారు.

సమగ్ర సమాచారం ఇవ్వడి

వేములవాడ/వేములవాడ రూరల్, మార్చి 18: లేఅవుట్ రెగ్యులరేషన్ 2020లో దరఖాస్తు చేసుకున్న వారి సమగ్ర సమాచారాన్ని సంబంధిత శాఖ అధికారులకు అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. మున్సిపల్ పరిధిలోని ఏగిన డెవలపర్స్ అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోగా, మంగళవారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వెంచర్‌లో 11.25ఎకరాల భూమిఉండగా, దానిలో 117 ప్లాట్స్ చేసినట్లు, ఎకరం 6గుంటలు పార్క్ వదిలినట్లు తదితర వివరాలతో ప్రభుత్వ అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. సంబంధిత వెంచర్‌ను ఎల్ఆర్ఎస్ డిస్ట్రిక్ట్ చైర్మన్ సందీప్ కుమార్ ఝా కమిటీ సభ్యులు, వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, పీఆర్, ఆర్అండ్‌బీ ఈఈ సుదర్శన్‌రెడ్డి, నీటి పారుదలశాఖ ఈఈ అమరేందర్‌రెడ్డి, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేశ్, ఏడీ ఎస్ఎల్ఆర్ వెంకట్ రెడ్డి, డీపీవో, డీటీసీపీవో అన్సార్ పరిశీలించారు. సమగ్ర సర్వే చేసి, పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఇక్కడ డీఎల్‌పీవో నరేశ్, తదితరులు ఉన్నారు.

ప్రజా ఫిర్యాదులపై జాప్యం చేయవద్దు

- ఎస్పీ మహేశ్ బి గితే
- తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్ సందర్శన

పోలీస్‌స్టేషన్‌లో సిబ్బందికి సూచనలిస్తున్న ఎస్పీ మహేశ్ బి గితే

సిరిసిల్ల రూరల్, మార్చి 18: ప్రజా ఫిర్యాదులపై జాప్యం లేకుండా సత్వరమే పరిష్కరించాలని ఎస్పీ మహేశ్ బి గితే పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన తంగళ్లపల్లి పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. స్టేషన్ ఆవరణలోని వాహనాలు, నమోదైన కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించి, పెండింగ్ కేసులపై అరా తీశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని, ప్రజా ఫిర్యాదులలో ఎలాంటి జాప్యం చేయవద్దని సూచించారు. విధులను బాధ్యతగా నిర్వర్తించాలని సూచించారు. 100డయల్ కాల్స్‌కి తక్షణమే స్పందించి, వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. తరచూ గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలతో మమేకమై వారికి చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. ఆయన వెంట సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, సీఐ మొగిలి, ఎస్ఐ రామ్మోహన్, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

వర్గీకరణ తర్వాతే ఫలితాలు వెల్లడించాలి

వేములవాడ, మార్చి18: రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలు చేసిన తర్వాతే గ్రూప్ పరీక్షల ఫలితాలు వెల్లడించాలని ఎమ్మార్పీస్ రాష్ట్ర నాయకులు గుండా థామస్, ఆవునూరి ప్రభాకర్ కోరారు. పట్టణంలోని తెలంగాణచౌక్‌లో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో మంగళవారం వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేస్తున్నా.. సీఎం రేవంత్‌రెడ్డి పట్టించుకోకుండా ఫలితాలు విడుదల చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ మంలాధ్యక్షుడు జింక శ్రీనివాస్, జిల్లా కన్వీనర్ బిక్షపతి, మహేందర్, బాబు, గుడిసె మనోజ్, జింక శ్రీధర్, మ్యాకల బాబు, దేవానందం, నారాయణ, శంకరయ్య, తదితరులు ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట, మార్చి 18: మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నిరసన చేపట్టారు. ఇక్కడ సంఘం మండలాధ్యక్షుడు సోమారపు శరవింద్, బక్కి నర్సయ్య, పొత్తూరి రాజం, ప్రహ్లాద్, శివకుమార్, సంజీవ్, అజయ్, నరేశ్, లక్ష్మణ్ ఉన్నారు.

గంభీరావుపేట, మార్చి 18: మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయం వద్ద ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ మంగళవారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు బర్కుటం తిరుపతి, ప్రధాన కార్యదర్శి నరేశ్, కార్యదర్శి ఇరిగి పరశురాములు, నేతలు ప్రవీణ్, పరశురాములు, ప్రవీణ్, దేవేందర్, తదితరులు ఉన్నారు.

కలెక్టరేట్, మార్చి18: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరసన దీక్షలు తొమ్మిదో రోజుకు చేరుకున్నాయి. ఇక్కడ ఎమ్మార్పీఎస్ సిరిసిల్ల పట్టణాధ్యక్షుడు బడుగు లింగయ్య మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఖానాపురం లక్ష్మణ్ మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి గుండ్రేడ్డి రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ భిక్షపతిమాదిగ, తదితలు ఉన్నారు.

సెస్ బహిరంగ విచారణ

రాజన్న సిరిసిల్ల, మార్చి 18(నమస్తే తెలంగాణ): సిరిసిల్లలోని పద్మనాయక కల్యాణ మండపంలో మంగళవారం సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంస్థ(సెస్) బహిరంగ విచారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీజీ ఈఆర్‌సీ చైర్మన్ నాగార్జున ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సెస్ పరిధిలోని ఆయా గ్రామాలు, పట్టణాలకు చెందిన ప్రతినిధులు వివిధ సమస్యలను ఈఆర్‌సీ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. సెస్‌లో అవినీతిపై చర్యలు తీసుకోవాలని కోరారు. పరిశ్రమలకు సంబంధించిన విద్యుత్ కనెక్షన్లలో అధికారుల నిర్లక్ష్యంతో అధిక బిల్లులు చెల్లించాల్సి వస్తుందన్నారు. అనంతరం సెస్ చైర్మన్ చిక్కాల రామారావు మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యేలు చెన్నమనేని రాజేశ్వర్‌రావు, నర్సింగరావు కేంద్ర ప్రభుత్వంతో పోరాడి 1969లో సిరిసిల్లలో సెస్ సంస్థ స్థాపనకు కృషి చేశారన్నారు. విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం, విద్యుత్ నియంత్రణ మండలి సహకారం మరువలేనిదన్నారు. మెట్ట ప్రాంతమైన సిరిసిల్లలో వ్యవసాయ విద్యుత్ వినియోగం అంచనాలకు మించి ప్రతి సంవత్సరం పెరుగుతున్నందున వ్యవసాయ విద్యుత్ కోటాను సెస్‌కు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో సెస్ ఎండీ విజయేందర్‌రెడ్డి, ఏవో శ్రీనివాస్‌రెడ్డి, డీఈ రామసుబ్బారెడ్డి, ఏఏవోలు రాజేందర్, ఉన్నారు.

నిధులు మంజూరు చేయాలి

ఇల్లంతకుంట రూరల్, మార్చి18: ఇల్లంతకుంట మండలంలోని దాచారం నుంచి వచ్చే రంగనాయకసాగర్ ఎల్ఎం6 కెనాల్ భూసేకరణ, కాలువ నిర్మాణం కోసం రూ.3.19 కోట్ల నిధులను మంజూరు చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కలిసి విన్నవించారు. వెంటనే మంత్ర